# పిల్లల హృదయం పెద్దలకుంటే?

– – రచస: శ్రీ సి. సి. పున్నయ్య – –

బస్ స్టాండు దగ్గర బస్సులు ఎక్కేవారికి, దిగే వారికి విధివిరామము కనుపించుటలేదు. కొందరు బండెద్దు బండ్లలోను, మరికొందరు గుర్రపు బండ్లలోను బస్సు ప్రయాణానికి వచ్చి దిగుతుంటే, బస్సులు దిగి యిండ్ల మొగం పట్టేవారు కొందరు, బండ్లలో ఎక్కి బయలుదేరుతున్నారు. ఒక పదేళ్ల అమ్మాయి వచ్చే పోయే వాళ్లను, బస్సులకని ఎదురుచూస్తున్న వారిని చుట్టుక చుట్టుక తిరుగుతూ చెయ్యిజాపుతున్నది. ఆమెతో బాటు కుంటివాళ్లు, గ్రుడ్డివాళ్లు అనేకమంది 'అమ్మా! బాబూ!' అంటూ అడుక్కుంటున్నారు. కాని, అర్ధణా డబ్బులు ధర్మం చేసేవారు చేస్తున్నారు. మరికొందరు తాము తింటున్న బఠాణీగింజలనో, అరటి పండ్లనో, రొట్టెముక్కలనో అడుక్కుంటున్న వారి చేతుల్లో పెడుతున్నారు. ఇంకా కొందరు ఒకచోటునుంచి యింకొకచోటుకు బొంగరాలలాగ తిరుగుతూ తప్పించుకో చూస్తున్నారు. చాలమంది బిచ్చగాళ్లను కసరుతూ, యీసడించుకుంటున్నారు.

ఆ యమ్మాయి సన్నగా, ఎర్రగా నాజూకుగా, కళాకాంతులు ఉట్టిపడే ముఖంతో, తైల సంస్కారములేని ముంగురులు గాలికి చిందులు త్రొక్కుతుంటే, ఆమె దీనాతి దీనమైన పలుకులకు కఠినహృదయాలు సయితము కరుగ సాగినవి. ఆమె చింపి పేలికలయిన గుడ్డలు అనాధయని చాటుతున్నవి. ఆపిల్ల అటు, యిటు తిరుగుతూ చిలుకలూరిపేట బస్ స్టాండుదగ్గర నిలుచునియున్న గిరిధరరావును సమీపించి 'కాని డబ్బియ్యి బాబూ! – అనాధను' అన్నది ఆపిల్ల. ఒక కాని డబ్బిచ్చి ఆయన దులబరించుకున్నాడు. ఆయన భార్య ఎంతసేపటికి బస్ రాకపోయేసరికి ముఖం తేలేసి నిలుచొని యున్నది, ఆ పిల్లనుచూచి కొడుకులిద్దరు ఏదో గుసగుస లాడసాగారు. కొంచము ముందుకు నడిచిందా పిల్ల జనంలోకి. పెద్ద కొడుకు తల్లిని సమీపించి 'ఇప్పుడిచ్చటికి వచ్చి వెళ్లిన అమ్మాయిని చూచావా అమ్మా!' అన్నాడు.

'ఎవరురా అమ్మాయి!' అన్నది ముఖం చిట్లించుకొని పమిట చరగుతో చమటపోసిన ముఖాన్ని తుడుసుకుంటూ.

ఆపిల్ల అడుగులో అడుగేసుకుంటూ మరల ఆవైపుకు వచ్చింది.

'ఎవరి అమ్మాయివమ్మా నీవు!' అని అడిగాడు పెద్దకుర్రాడు.

'నీవిప్పుడు ఆడపిల్ల యింట్లోయుంటే బాగుండునంటుంటావు కదమ్మా! – పాపం! కూడు గుడ్డ లేక నేకదా యీ చిన్నవయసులో యిలా బిచ్చమెత్తుకోడం – మనయింట్లోనుంటే యీ యమ్మాయిని మనం పెంచుకుందామమ్మా!' అన్నాడు చిన్నవాడు.

'ఏమిటిరా యీగోల! ఎవరో అడుక్కునే పిల్లను మనం పెంచుకోడమేమిటి! చాలించు యింక' అన్నది బిరుసుగ్గా.

'నిలకడలేదు కాబట్టి అడుక్కుంటున్నది. అంతమాత్రం చేత మనయింట్లో ఆమె యుండ కూడదా ఏమిటి ? వాలకంచూస్తే ఆమెకు నా అనేవాళ్లు ఎవరూ యున్నట్లులేదు మన యింట్లోనుండి నీకు తోడుగా నుంటుంటుంది. యింట్లో అడపిల్ల లేదనే కొరత తీరుతుంది' అన్నాడు పెద్దవాడు.

వరలక్ష్మమ్మ చికాకుగా 'అమ్మాయ్! ఎవరు నీవు? ఇంత చిన్నవయస్సులోనే బిచ్చానికి బయలుదేరావు-అబ్బా, అమ్మా లేరా నీకు' అన్నది.

'లేకేం తల్లీ! మా నాయన సూరావధాన. ఈ యిళ్ళోనే పురోహితము చేస్తుంటాడు. కాని జూదమాడి, తిరుగుబోతుగా డబ్బంతా తగలేస్తుంటే మా నాన్నకు. అమ్మకు సంబంధమంటూ లేదు; ఎవరిదారి వారిదే. నేనిలా బిచ్చమెత్తి డబ్బులు తీసికొనివెళ్లి యిచ్చిన పూట మా అమ్మ పట్టెడన్నము పెడుతుంది. లేకపోతే...' అన్నది ఆపిల్ల.

'అయ్యో పాపం!' అన్నారు కుర్రాళ్లిద్దరు.

'అయితే యీ యమ్మాయి మనతోబాటు మనయింట్లో నుంటుందేమో కనుక్కో. నీకూ ఆపని యీపనిచేసి పెడుతూ నాలుగు మెతుకులు తిని నీకు తోడుగా పడియుంటుంది' అన్నాడు గిరిధరరావు.

కృష్ణమూర్తి, రమణ ఎగిరి గంతేశారు వికసించిన మొగాలతో.

'ఏమమ్మాయ్! మాతోవచ్చి మాయింట్లో నుంటావా' అని వరలక్ష్మమ్మ అడిగింది.

ఆపిల్ల మాట్లాడకుండా తలవంచుకొని నిలబడింది. గిరిధరరావు ప్రక్కనేయున్న కాఫీ హోటలులో రెండు యిడ్లీలు కాఫీ యిప్పించాడు ఆ యమ్మాయికి. తినివచ్చి వాళ్ళవెంట పోవడానికి ప్రయాణమయింది ఆ యమ్మాయి. ఇంతలో బస్సు రాగానే అందరూ బస్సు ఎక్కారు.

గిరిధరరావుకు మొదటిది ఆడపిల్ల. మంచి సంబంధముచూచి పెళ్ళిచేసి అత్తవారింటికి కాపరానికి పంపించాడు. తర్వాత వారు కృష్ణమూర్తి, రమణ, చిన్నవాడు. చదువుకొంటున్నారు. గిరిధరరావు ఆఫీసుకుపోతే, కొడుకులిద్దరు స్కూలుకుపోతే పగలంతా బక్కు బక్కుమంటూ వరలక్ష్మమ్మ ఒక్కతే లంకంత యింట్లో ఉండటం అప్పుడప్పుడు కష్టమనిపించేది. గిరిధరరావుకు, వరలక్ష్మమ్మకు తమ మగబిడ్డల సందట ఆడపిల్లయుంటే బాగుండుననుకునేవారు. తమ తరువాత ఆడపిల్లలు లేకపోవడం కృష్ణమూర్తికి, రమణకు సయితం చాల కొరతగానే యుండేది.

రాధ గిరిధరరావుగారి యింట్లో ప్రవేశించినప్పటినుండి నవశకం ప్రారంభమయింది. రాధ జీవితం చిగిర్చింది. వరలక్ష్మమ్మకు నిర్విరామంగా రాధ యింటిపనులలో తోడ్పడుతుండేది. కూటికి గుడ్డకు కరువులేదు సరిగదా క్రమంగా రాధ గిరిధరరావు పిల్లలలో నొకతెలాగయింది. వరలక్ష్మమ్మ అప్పుడప్పుడు తమ స్థితిమితాన్ని, తనహోదాను నెమరువేస్తూ రాధను చిన్నచూపు చూచినా కృష్ణమూర్తి, రమణమాత్రము తమ తోబుట్టువుకంటె ఎక్కువగా అభిమానించేవారు. మారాం పెట్టయినా తండ్రిచేత తమతోబాటు గుడ్డలుకాని, తిను

బండారాలుకాని రాధకు కొనిపించేవారు. తాము ఏదితింటే దానినల్లా రాధకు పెట్టించే వారు తల్లిచేత. అదిచూచి వరలక్ష్మమ్మ విసుక్కున్నా గిరిధరరావు సానుభూతి, ప్రేమానురాగాలు రాధపట్ల కలవుకాబట్టి కలకలం ఏమియుండేది కాదు. రాధ యింట్లో ఆడుతూ, పాడుతూ యింటిల్లిపాది ఆదరాభిమానములకు పాత్రురాలైంది. కొంతకాలానికి గిరిధరరావు రాధను బళ్ళోచేర్చి సంగీతము నేర్పించ సాగాడు.

కాలచక్రం శరవేగంగా తిరుగుతున్నది. కృష్ణమూర్తి పట్టభద్రుడై కాలేజి లెక్చరర్ అయ్యాడు. మొదటినుండి అతనికి రాధపట్ల ప్రత్యేకమైన ఆసక్తి యుండేది. రాధ అందచందాలు, చలాకీతనము, తెలివితేటలు, కలుపుగోలుతనము, ఓర్పు అతని నెప్పుడూ ఆకర్షిస్తుండేవి. ఆమె శ్రావ్యంగా పాడుతుంటే తన్మయుడయ్యేవాడు.

రాధకు యించుమించుగా పెళ్ళి యీడు వచ్చింది. తల్లిదండ్రులు కృష్ణమూర్తికి వివాహం తలపెట్టారు. ఆ యూళ్ళోని అమ్మలక్కలు అప్పుడప్పుడు 'ఏం వరలక్ష్మమ్మా! రాధను యింత ఆప్యాయంగా పెంచుతున్నారు గదా! కృష్ణమూర్తికిచ్చి చేసుకోరాదూ' అంటూంటే అందుకామె పెదిమ విరచి యాడుకునేది. కృష్ణమూర్తి అక్కయ్య శ్రీలక్ష్మి దగ్గరపిల్ల యున్నది కాని వరలక్ష్మమ్మ చేసుకోవాలని మోజుపడినా గిరిధరరావుకు, కృష్ణమూర్తికి యిష్టం లేదు పెద్ద చదువు చదువుకొన్న సంపన్నుల యింటిబిడ్డ-పైగాఉద్యోగం చేస్తున్నాడుకాబట్టి 'మా పిల్లనిచ్చి చేస్తామంటే మా పిల్లను...' అని కట్నాల కానుకలతో ఎగబడటంలో విశేషం ఏమీలేదు. గిరిధరరావు

(38వ పేజీ తరువాయి)

''రెండు చిచ్చుబుడ్లు కరుప్పన్‌కు యివ్వనా?'' అన్నాడు.

''అంటరానివాడికి చిచ్చు బుడ్లు ఎందుకు?''

''అతనికీ దీపావళిపండగేకదా బాబాయ్''

''అది సరేగాని కరుప్పన్‌ను ముట్టుకొవ బోకు లోనకు పద.'' అన్నాడు. కరుప్పన్ వైపు తిరిగి గర్జిస్తూ'' అంటరానివాడేవి మా కుర్రాడితో తిరుగుతావే? వెధవా! మాపిల్లవాని దగ్గరకు రాకు. ఫో యిక్కడ నుండి'' అన్నాడు. కరుప్పన్ భయంతో అక్కడనుండి పారిపోయి కొద్దిదూరంలో నిలబడ్డాడు. కాని అతని ఆశాపూరిత నేత్రాలు చిచ్చుబుడ్ల పైనే ఉన్నాయి.

సుబ్బుతల్లి బయటకు వచ్చింది. కృష్ణయ్యరు ''చూచావా మీ అబ్బాయిని సావిత్రీ! వీడు సగం చిచ్చుబుడ్లు ఆ అంటరానివాడికి యిస్తాడట!'' అంటూ సుబ్బును ఎత్తుకొన్నాడు.

''వీడు నా రాజా బాబు! చాలా తెలివి గలవాడు'' అంటూ ప్రేమతో సుబ్బును ముద్దు పెట్టుకొంది. సుబ్బుకు ఏమి అర్థంకాలేదు. కరుప్పన్ ఆవులను తీసుకొని మేపుటకు వెళ్లిపోయాడు. అప్పుడు సుబ్బు అక్క విజయ వచ్చి తల్లితో, ''అమ్మా నీవు నేటి వార్తా పత్రిక చదివావా? అన్ని దేవాలయాలు అంటరాని వారి కొరకు తెరవబడినవని వ్రాశారు. అంటరానివారు కూడా యికనుండి మందిరములోనికి వెళ్లి దేవుని దర్శనం చేసుకొనగలరు.'' అని చెప్పింది.

సావిత్రి ''ప్రపంచం ఎటు పోతుందో తెలియుట లేదు?'' అంది.

భార్యా సమేతంగా ఎన్నో సంబంధాలు విచారించి చూస్తున్నాడు. ప్రతిరోజు వరలక్ష్మమ్మ సొరగా కృష్ణమూర్తితో తాము చూచివచ్చిన పిల్లలను గురించి, ఆ సంబంధాల ఆస్థిపాస్తులను గురించి వారిస్తానన్న కట్నంకానుకలనుగురించి ప్రతిదినం చెపుతుండేది. నాలుగయిదు సార్లు కృష్ణమూర్తిని వెంటబెట్టుకొనిపోయి పిల్లలను కూడా చూపించి వచ్చారు. కాని కృష్ణమూర్తి అవును, కాదని నోరు తెరచి చెప్పేవాడు కాడు. తల్లి, అక్క, యింక బంధువులు అతనికి నచ్చజెప్పి ఏదో ఒక సంబంధం చెయ్యాలని విశ్వప్రయత్నము చేశారు. కాని లాభం లేకపోయేసరికి గిరిధరరావు స్వయంగా పిలచి 'ఏంరా కృష్ణా! నీకు పెండ్లని అనుకోని ఎన్ని సంబంధాలు చూచినా బెల్లంకొట్టిన రాయిలాగా ఊరుకుంటే ఎలాగ!' అన్నాడు.

'నాకిప్పుడే పెళ్లికేం తొందర నాన్నా!' అన్నాడు కృష్ణమూర్తి మెల్లగా.

'తొందర సంగతి అట్లాగుంచు-నీ మనసులోని మాట ఏమిటో తెలిస్తే...అన్నాడు గిరిధరరావు కళ్ళద్దాలు తీసి టేబిల్ మీద పెడుతూ.

ఇంతలో 'గిరిధరరావుగారున్నారా' అంటూ ఆఫీసునుంచి వచ్చారు ఎవరో. అదే సమయమని కృష్ణమూర్తి మెల్లగా వంటయింట్లోకి తల్లిదగ్గరకు చేరాడు. అక్కడ వరలక్ష్మమ్మ 'ఇన్ని సంబంధాలు చూచిన తరువాత కూడా మెదలకుండాయుంటే ఎలాగరా? నచ్చినదనో లేక నచ్చలేదనో చెప్పకూడదూ!' అన్నది లోటాలో కాఫి పోసి యిస్తూ.

'నాకేదీ నచ్చలేదమ్మా!'

'అదేమిటి బాబూ! పదివేలు, యిరవైవేలు కట్న కానుకలతో దేవ కన్యలలాంటి పిల్లల నిస్తామని సంబంధాలు వస్తూంటే అందులో ఏదీ నచ్చక పోవడమేమటి! నీకు మతిపోయినట్లున్నది' అన్నది వరలక్ష్మమ్మ.

'రాధను పెళ్లి చేసుకుంటానమ్మా. కట్న కానుకలు వచ్చి మనల నుద్ధరించవలసినదేమున్నది! భగవంతుడు మనకిచ్చిందేదోయిచ్చాడు. అందచందాలలో, తెలివితేటలలో, సౌశీల్యంలో రాధ మీరు చూచివచ్చిన పిల్లలనేమాత్రము తీసిపోదుకదా! అనాధగా మన యింటికి వచ్చినా యీ నాడు మనం ఆమెకు సర్వస్వం. ఆమెను నేను పెళ్లి చేసికోడం మూలంగా మనకు పుణ్యం, పురుషార్థం దక్కుతవి' అంటూ ఖాళీ అయిన కాఫి లోటాను క్రిందపెట్టి లేచి నిలుచున్నాడు.

ఆమాట విని వరలక్ష్మమ్మ విస్తుపోయి 'పోనీ యీ మాట మీ నాన్నగారితో చెప్పకపోయావా' అన్నది ఏవగింపుతో.

'ఎవరు చెపితే ఏంలేమ్మా! నీవే చెప్పు' అని దొడ్లోకి వెళ్లిపోయాడు.

రాధ దొడ్లో బావిదగ్గరనుండి నీళ్ళు తెస్తుంటే బిందెలోని నీరు చింది కృష్ణమూర్తి మీద పడ్డాయని ఆమె జడ పట్టుకొని గుంజేసరికి చేతుల్లోని బిందె జారి కింద పడింది. కృష్ణమూర్తి దొడ్డిదారిన బజారులోకి పలాయన మంత్రం పఠించారు. రాధ రెండు చేతులలో ముఖం కప్పేసుకొని వలవల ఏడ్వసాగింది. వరలక్ష్మమ్మ మసమసలాడుతూ బయటికివచ్చి'

ఏమిటీ అదుపు లజ్జలేని వెధవరచ్చ! సిగ్గుండాలి కాస్తయైనా'' అంటూ మరల యింట్లోకి వెళ్ళింది.

ఆనాటినుండి కృష్ణమూర్తి వివాహ సమస్య మరింత వికృతరూపం దాల్చింది. రాధమీద నుండే మోజులో కృష్ణమూర్తి మరేపిల్లనుచేసుకునే సూచనలు కనుపించలేదు. శ్రీలక్ష్మి చేసుకుంటే తనకూతుర్ని చేసుకోవాలి; లేదా గొప్ప యింటి సంబంధాన్ని చెయ్యాలికాని తన తమ్ముడు దిక్కు మొక్కు లేని అనాధయైన రాధను చేసుకోడం సుతరాం కూడదన్నది. అమ్మ కూతుళ్లు ఏకమయి ఏదో సాకుతో రాధను యింటినుండి సాగనంపాలని వ్యూహం పన్నారు కాని అబ్బ కొడుకుల సహకారం లేక పోయేసరికి వారి ప్రయత్నము ఫలించింది కాదు, పోనీ కొంత కాలము కృష్ణమూర్తిని, రాధను విడదీసి, ఆలోపల తమ్ముడికి మంచి సంబంధమును ఒప్పించి పెళ్ళిచేయవచ్చునని తల్లికి చెప్పి రాధను తనతో బెంగుళూరుకు అత్తగారింటికి పిలుచుకెళ్ళడానికి వూనుకున్నది. తండ్రిని కొంతకాలంపాటు రాధ తనకు తోడుగా నుండటానికి పంపమని అడిగింది. గిరిధరరావుకు, కొడుకులకు యిష్టంలేకపోయినా అమ్మకూతుళ్ళ పట్టుదలవలన రాధను శ్రీ లక్ష్మి వెంట పంపక తప్పింది కాదు.

రాధలేని యిల్లు కటికి చీకటి ఆవరించినట్లయిపోయింది కృష్ణమూర్తికి, వరలక్ష్మమ్మకైనా కూడ, కూడ తిరుగుతూ చిన్నపనికి, పెద్దపనికి సహాయపడుతుండిన రాధ లేకపోవడం చాల యిబ్బంది కలిగించినా, అలాగైనా కొడుకు మనసు మారి ఏదైనా గొప్ప యింటి పిల్లను చేసుకొంటాడు కదాయని ఆమె ఆశ,

రాధను తమ యింటికి పిలుచుకొనిపోయినప్పటినుండి శ్రీలక్ష్మి ఆమెను రంపాన రాయడం మొదలుపెట్టింది. ఉన్న పమనిషిని మాన్పించేసి సమస్త చాకిరి ఆమెకు ఒప్పజెప్పింది. వేళకు తిండిలేదు; కంటూర నిద్ర లేదు, ఆ వేళకు, యీవేళకు చల్లారి ఎండిపోయిన గుప్పెడు మెతుకులుపెట్టి నీళ్ళు కలిసిన వులుసు చారుపోసేది. అక్కడికి వచ్చినప్పటినుండి తలకు నూనెగాని. తలదువ్వుకోడంగాని అరుదైపోయినవి. సాధారణంగా పాచిపనిచేసికొని బ్రతికే దాని జీవితంకంటె కూడ రాధజీవితం నికృష్టంగా తయారయింది. శ్రీలక్ష్మి కసిరినా, తిట్టినా, పెట్టినా పెట్టకపోయినా రాధనోరు తెరచి మాట్లాడి ఎరుగదు. ప్రతి జాబులోను తండ్రికి రాధ కులాసాగాయున్నదని వ్రాస్తుండేది. శ్రీలక్ష్మి నిజంగానే రాధకు ఏలోటు యుండదేమోనను కునేవారు గిరిధరరావు, కుమారులూను. వరలక్ష్మమ్మకు మాత్రం రాధను గురించి ఆందోళనగానే యుండేది.

(సశేషం)

---

బిమల్‌రాయ్ ప్రొడక్షన్స్‌వారి ''పరాఖ్'' చిత్రం ఈ విజయదశమినాడు ప్రారంభించబడింది. మోతీలాల్, నజీర్‌హుస్సేన్, కన్హైయలాల్, జయంత్, లీలాచట్నిస్‌లు వటిస్తారు.

♦ ♦ ♦

బొంబాయి మణిస్టార్స్‌వారి ''ఆఖ్రిదావ్'' చిత్రం సెన్సార్ అయింది. ఈ సంచిక మీకు అందేసరికి దేశంలోని పెక్కు కేంద్రాలలో విడుదలై వుంటుంది. నూతన, శేఖర్, శుభాఖోటె, జానీవాకర్, ఇంకాపలువురు నటించిన ఈ చిత్రాన్ని మహేష్‌కౌల్ డైరెక్టు చేశాడు.